# ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (రి),

3&4 అంతస్తులు, పాములపాటి శివయ్య కాంప్లెక్స్, కొరిటిపాడు, గుంటూరు

ఆర్.సి.నెం. 2112/ఎపి.ఆర్.జెసి-ఆర్.డిసి.సెట్/2018, తేది.10-03-2018

**ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు మరియు రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, నాగార్జున సాగర్ (పురుషులు), సిల్వర్ జూబ్లీప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) లో ప్రవేశం కొరకు ఎ.పి.ఆర్.జె.సి & ఆర్.డి.సి.-సెట్-2018**

## ప్రవేశ పరీక్షా ప్రకటన

**APRJC-CET-2018:**

**1)** ఆంధ్ర ప్రదేశ్ 07 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష **తేది. 10-05-2018** నాడు అన్ని జిల్లా కేంద్రాలలో జరుగును. **APRJC-2018 ( ప్రవేశ పరీక్ష)** కు 10వ తరగతి మార్చి 2018 పరీక్షకు హాజరవుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని 13 జిల్లాల విద్యార్థినీ, విద్యార్థుల నుండీ ఆన్ లైన్ (**http://aprjdc.apcfss.in**) ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి.

**జనరల్ జూనియర్ కళాశాలలు (ఇంగ్లీషుమీడియం)**

**బాలుర కొరకు :** ఆం.ప్ర. గురుకుల జూనియర్ కళాశాలలు - 1)నాగార్జున సాగర్, గుంటూరు జిల్లా, 2) కొడిగెనహళ్ళి, అనంతపురం జిల్లా,3) నిమ్మకూరు(కో-ఎడ్యుకేషన్), కృష్ణా జిల్లా(**MPC,BPC, MEC మరియు CEC గ్రూపులు)** 4) వెంకటగిరి, నెల్లూరు జిల్లా, 5) గ్యారంపల్లి, చిత్తూరుజిల్లా(**MPC,BPC మరియు MEC గ్రూపులు)**.

**బాలికల కొరకు:** ఆం.ప్ర. గురుకుల జూనియర్ కళాశాలలు, 1) తాటిపూడి, విజయనగరం జిల్లా,2)బనవాసి, కర్నూలు జిల్లా(**MPC,BPC మరియు MEC గ్రూపులు)**, 3) నిమ్మకూరు(కో-ఎడ్యుకేషన్), కృష్ణా జిల్లా(**MPC,BPC, MEC మరియు CEC గ్రూపులు)**. **EET, CGDT (ఒకేషనల్) గ్రూపులు ఆం.ప్ర.గురుకుల కళాశాల (కో-ఎడ్యుకేషన్)** నిమ్మకూరు కృష్ణా జిల్లాలో మాత్రమే కలవు.

**మైనారిటీ జూనియర్ కళాశాలలు ఉర్దూ మరియు** *ఇంగ్లీషుమీడియంలలో మైనారిటీ విద్యార్థులకు* - **MPC, BPC మరియు CEC లో ప్రవేశానికి 2018-2019 విద్యాసంవత్సరము నుండి APRJC- CET తో సంబంధం లేకుండా 10 వ తరగతి-2018 మార్కుల ప్రాతిపదికన ప్రవేశాలు కల్పించుటకు నిర్ణయించడమైనది. ఈ క్రింది మైనారిటీ కళాశాలల్లో ప్రవేశానికి సంబంధించి నోటిఫికేషన్ విడిగా ఇవ్వబడును.**

**మైనారిటీ బాలుర కొరకు:** ఆం.ప్ర.గురుకుల జూనియర్ కళాశాలలు,1)గుంటూరు, గుంటూరు జిల్లా 2)కర్నూలు, కర్నూలు జిల్లా.